# మరుపుల కల




'చూ చావా, యేం జరిగిందో?'

అంటూ గదిలోనికి వచ్చారు

గణపవరపు వినాయకరావు.

నాటకంలో పాత్రల మాదిరిగా మాట్లాడుతూనే రంగప్రవేశం చేయడం జీవికి అలవాటు. క్షమించండి గణపవరపు వినాయకరావు అనేపేరు చాల పెద్దది గనుక, ప్రతిసారీ దానిని వ్రాయడం-మీరు చదవడం-కష్టం అయిపోతుంది గనుక 'జీవి' అని వ్యవహరిస్తాను, యిక ముందు. జీవి అనడానికి కారణం వుంది నా యిష్టం వచ్చినట్లు నేను ఆయన పేరు కత్తిరించి వేస్తున్నాననుకోకండి. ఆ పని ఆయనే అనేక సంవత్సరాల క్రిందట చేశారు.

ఇంగ్లీషులో ఆ 'పొడి' పేరు అక్షరాలు జి.వి. అవుతాయి గనుక, వాటిని కలిపి తెలుగులో కాస్త అర్థవంతంగా కూడా అనిపించేందుకుగాను 'జీవి' చేసి, ఆపేరుతో ఆయన పుంఖాను పుంఖంగా పుస్తకాలు వ్రాశారు దాదాపు ముప్ఫయి యేళ్ల కిందట ఇప్పుడా పనిచేయకపోయినా 'జీవి' అనే పేరు మాత్రం మిగిలిపోయింది.

'రండి, కూర్చోండి' అన్నాను.

జీవి కూర్చోలేదు

'నిన్ననే ఇంగ్లండ్ నుంచి జవాబు వచ్చింది. రాత్రే వద్దామనుకున్నాను అయినా అర్థరాత్రి వచ్చి నిన్ను డిస్టర్బ్ చేయడం ఎందుకని యిప్పుడు వచ్చాను-' అన్నారు.

'జవాబు వచ్చిందా? ఏం వ్రాశారు?'

'అనుకున్నంత అయింది. నా భయమే నన్ను కాటువేసింది.'

జీవి యే విషయమూ స్పష్టంగా, ముక్కు మీద గుద్దినట్లుగా చెప్పరు. ఆయన్ను తొందర పెట్టి కూడా యేమీ ప్రయోజనం లేదు.

'కాఫీ తీసుకుంటారా?' అని లాంఛనానికి అడిగాను జవాబు కోసం ఎదురు చూడకుండా అమ్మాయిని లోపలకు పంపి వెండిగ్లాసు నిండా చిక్కటి-చిక్కటి-బ్రూకాఫీ తెప్పించి ఆయనకు సమర్పించుకున్నాను

కాఫీ త్రాగడం పూర్తిచేసి గ్లాసు నా చేతికి అందిస్తూ - 'ఆర్థర్ రాబ్‌సన్' అనే రచయిత ఇంగ్లీషు భాషలో లేనే లేడట, అన్నారు.

'పోనీ లెండి.'

'నువ్వంటే ఒడ్డున కూర్చున్నవాడవు గనుక, తేలికగా 'పోనీలెండి' అంటావు. అలా నేను అనగలిగితే బాగుండును.'

'మీకు మాత్రం యిప్పుడు ఇన్‌వాల్వ్‌మెంట్ యేమీ లేదుగదా. ఆర్థర్ రాబ్‌సన్

వుంటేనేం, వూడితేనేం?.... ఏదో సామెత చెప్పినట్లు వాడికి ఘటాశ్రాద్ధం పెట్టేసి మరిచిపోండి' అన్నాను చమత్కారంగా, వక్కపొడి అందిస్తూ.

'అదంత తేలిక విషయం కాదు నాయనా.'

జీవితంలో తేలిక అయినవి, బరువు అయినవి అంటూ రెండు విభేదాలు వుండకపోయినట్లయితే, మనమంతా ఆ బరువుకు కుంగిపోయే వాళ్లం అధఃపాతాళానికి- అనిపిస్తుంది నాకు.

కాని జీవి ఇటువంటి విభాగం లేదంటారు. అన్నీ సీరియస్‌గా తీసుకోవలసిందే. అసలు వుంటున్నదే పాతాళంలో. అందులో యెంతమాత్రం సందేహం లేదు- అని ఆయన అభిప్రాయం.

'మరేదయినా యూరోపియన్ కంట్రీకి చెందినవాడేమో! లేకపోతే ఆస్ట్రేలియా వాడో!' అన్నాను, ముఖ్యమయిన సమస్య అగ్నికి నెయ్యి అందిస్తూ.

'ఏ కంట్రీకి చెందినవాడయినా "ఆథర్స్ గిల్డ్ ఆఫ్ ఇంగ్లండ్"లో మెంబర్‌గా వుండవలసిందే. అది రచయిత ప్రతిష్ఠకు సంబంధించిన విషయం!'

'పోనీలెండి, అతను గిల్డ్‌లో మెంబర్ కాదేమో!'

'కాకుండా పోవటానికి ఆస్కారం లేదు. అంత ప్రముఖమయిన మనిషి, పేరున్న రచయిత.... ప్రపంచ భాషలలోనికి అనువాదం పొందిన కీర్తి కలవాడు....'

'అదేం అసాధ్యం కాదనుకుంటానండి. ఉదాహరణకు, మన దేశంలో కూడా ఆథర్స్ గిల్డ్ వున్నది- పది పన్నెండు సంవత్సరాల నుంచి. కాని, పేరున్న రచయితలు అందులో సభ్యులు కానేకారు.

'మన దేశం, మన పరిస్థితులు మరచిపోండి. ఇంగ్లీషులో అలా జరిగే ఆస్కారం లేదు' అన్నారు రూలింగ్ యిచ్చేస్తున్నట్లుగా.

మళ్లీ కాస్సేపాగి, 'అతడు సభ్యుడయినా కాకపోయినా, ఇంగ్లీషు రచయిత గనుక తప్పకుండా గిల్డ్‌వారి దృష్టికి వచ్చి తీరుతాడని... అతన్ని గురించి వివరాలు దొరుకుతాయనీ అనుకున్నాను సుమా...' అన్నారు.

'దానిపేరు గుర్తువస్తే యింత చిక్కు వుండేది కాదేమో...' అని మరో సమిధ అందించాను.

'ఇంగ్లీషులో గుర్తు రాలేదు. కాని తెలుగులో నేను యేమని పెట్టానో మొన్న అకస్మాత్తుగా గుర్తు వచ్చింది. నీకు చెప్పాను కదూ?'

'లేదండీ'

'అరె! చెప్పనేలేదా?'

'ఊహూ....'

'తెలుగులో ఆ పుస్తకానికి "సింహస్వప్నం" అని పేరు.

జీవి పుంఖాను పుంఖంగా పుస్తకాలు వ్రాశారు- పూర్వం అన్నాను గదా, అలా వ్రాసిన ఒక పుస్తకం పేరు 'సింహస్వప్నం' అని గుర్తు వచ్చిందన్నమాట.

'సింహస్వప్నం అంటే నీకు అర్థం తెలుసా?' అనడిగారు.

తెలియదు- అని తల ఊపాను.

తెలియకపోవడం క్షంతవ్యం కాదు సుమా! అన్నట్లుగా నా ముఖంలోకి సూటిగా చూచారు.

ఓ పెద్ద ఉపోద్ఘాతం లాంటి సోదాహరణ ప్రసంగం వినడానికి సిద్ధం అయిపోయికూర్చున్నాను.

'సింహస్వప్నం అంటే సింహానికి కలవచ్చిందని అనుకుంటున్నావు గదూ?'

-నిజానికి నేను యేమీ అనుకోవడం లేదు. అయినా మంచిపిల్లవాడిలా తలవూపాను.

'కాదు. అది సింహాన్ని గురించి వచ్చిన కల' అన్నారు.

అది యే సమాసమో, యే సమాసం కాదో నన్ను అడగనందుకు మనసులోనే థాంక్స్ చెప్పుకున్నాను.

'కథ యేమిటంటే- ఏనుగువుంది, అంత శరీరం వున్న యేనుగూ సింహం అంటే గజగజ వణికిపోతుంది. ఏనుగుకు గనుక స్వప్నం వచ్చి- ఆ కలలో సింహం కనిపించిందంటే, ఆ దిగులుతో మంచం పట్టేస్తుంది!'

-ఏనుగులు మంచాల మీద పడుకుంటాయాని నా ధర్మ సందేహం వెలిబుచ్చానుకోండి. నా కసలు 'తెలుగు జాతీయం' (ఇడియం) తెలీదనీ, నన్ను రుబ్బేసి ఒడియాలు పెట్టేస్తారు. అందుకని నోరు మెదపకుండా కూర్చున్నాను.

'అలా దిగులుతో- ఆ దిగులుకు మరణ భయం అని పేరు- ఏనుగు నాలుగయిదు రోజులు తీసుకుని.... తీసుకుని.... చివరకు బలవంతంగా ఆత్మత్యాగం చేసివేస్తుంది.'

ఏనుగుకు ఆత్మ వుంటుందా?

చచ్చిపోతుంది అనడానికి గ్రాంధికంగా శరీరత్యాగం, ఆత్మత్యాగం, సాయుజ్యం లాంటి పదాలు వాడడం...!

'పశువు కయినా, పక్షికయినా, మనిషికయినా అంత్యకాలం సమీపిస్తున్నదంటే భయం పట్టుకుంటుంది. తెలియకుండా వెళ్లిపోవడం... తెలిసినా యే మాత్రం భయపడకుండా అవతలకు అడుగువేయడం, యెంతో, 'ఉన్నతి' పొందిన ఆత్మలకు మాత్రం సాధ్యం అవుతుంది'- అంటూ వేదాంతోపన్యాసం ప్రారంభించారు.

దీనికి 'కట్ట' వేయకపోతే, ఈ ప్రవా



తలలు కలసిన అరుదైన సియామిస్ కవలలు.



ఇటీవల మాస్కో న్యూరో సర్జరీ ఇన్‌స్టిట్యూట్‌లో వేరైన తరువాత తల్లి ఒడిని చేరి కేరింతలు కొడుతున్న అదే కవలలు.

హాంలో యెక్కడకు కొట్టుకుపోతామో తెలియదు గనుక, మెల్లిగా, ఆయనకు తెలియనియ్యకుండా అడ్డం వేయవలసి వచ్చింది.

'సరే, సింహస్వప్నంలో యేమయిందో చెప్పండి.'

'కల వస్తుంది'

'యేనుగుకే గదూ?'

'కాదయ్యా, మనిషికి'

'మరి సింహస్వప్నం అన్నారు?'

'అది పేరు. నిజంగా కలవచ్చింది- ఆ పుస్తకంలో- మనిషికే. అతనికి అత్యంత విరోధి అయిన మనిషి కలలో కనిపిస్తాడు. చూడు నిన్ను యేం చేస్తానో... అని బెదరించాడనుకుంటున్నావా, భయపెట్టాడనుకుంటున్నావా?....'

'......'

'అదేం లేదు. ఊరికే కనిపిస్తాడు. అంతే! అప్పటినుంచి కలవచ్చిన మనిషి నీరసంతో నీరు కారిపోతూ వుంటాడు. అన్నం తినడు, నీళ్లు తాగడు. అయిన వాళ్లతో మాట్లాడడు. పంటరి వాడయిపోతాడు.'

భయం- మనిషిని యెందుకు యెలా కుంగదీస్తుందో తెలుసుకోవాలంటే, ప్రతివాడు ముఖ్యంగా ఆ పుస్తకం చదివి తీరాలి- అని జీవి యిదివరకే చెప్పివున్నారు. ఎటోచ్చీ ఆ పుస్తకం తెలుగులో దొరకలేదు. ఇంగ్లీషులో ఆ పేరున్న రచయితే లేడు పొమ్మన్నారు, లండను వాళ్లు. అదీ విషమ పరిస్థితి!

అసలు... యీ తీగంత యెప్పుడు యెక్కడ కదలబారిందో చెప్పాలంటే- దాదాపు ఆర్నెల్ల క్రితం యేం జరిగిందో గుర్తు చేసుకోవాలి.

జీవితం నాకో సమస్య తెచ్చి పెట్టింది. నిజానికి అది ఎవరో తెచ్చిపెట్టిన సమస్య కాదు. నా అంతట నేను అలా రూపకల్పన చేసుకున్నాను- దాన్ని ఆ వివరాలు చెప్పి మిమ్మల్ని విసిగించను.

మన ముందు కొన్ని సన్నివేశాలు- సంఘటనలు- తీసుకువచ్చి పడేస్తుంది జీవితం. వాటిని సమస్యలుగా మలుచుకోవడం మనం చేసే పని. జీవితానిదేం తప్పులేదు.

నాకై నేను తీరి కూర్చుని సృష్టించుకున్న సమస్యతో సతమతమవుతూ-యేం చేయాలా అని ఆలోచనలో కొట్టుమిట్టులాడుతూ వున్నప్పుడు ఈ రోజున వచ్చినట్లుగానే ఆనాడు గూడ శంఖుచక్ర గదాధారి కాకుండా జీవి వచ్చి కూర్చున్నారు-'యేదో తీవ్రంగా ఆలోచిస్తున్నట్లున్నావు-' అంటూ.

నా మనసును పుస్తకంలాగా చదవడం ఆయనకు అలవాటే గనుక, సమస్యను టూకీగా ఆయన ముందు వుంచాను.

'అయితే యేం చేదామనుకుంటున్నావు?'

'అదే ఆలోచిస్తున్నాను'

'ఇందులో ఆలోచించవలసింది యేమీ లేదు. నీ బుద్ధికి తోచినట్లు చేసెయ్యి,' అని చెప్పి ఆ తర్వాత ఆ పుస్తకం ప్రసక్తి తీసుకు వచ్చారు.

'సరీగా యిరవయి ఎనిమిది సంవత్సరాల క్రితం--నేను యిలాంటి సన్నివేశమే డీల్ చేశాను-', డాక్టర్ పాత రోగిని, రోగాన్ని గుర్తు చేసుకుంటున్నట్లు ముఖం పెట్టి అన్నారు.

-అలా వచ్చిపడింది, ఆర్థరర్ రాబ్‌సన్ పుస్తకం ప్రసక్తి.

'ఆ పుస్తకంలో ఒక పాత్ర----పుస్తకం అన్న తరువాత అనేక పాత్రలు వుంటాయి గదా. ...సరీగా యిలాంటి సందేహంతోనే కొట్టుమిట్టులాడుతుంది.'

'నేనా పుస్తకం ఫలానా పబ్లిషర్ కోసం అనువాదం చేశాను. అప్పట్లో అచ్చయిన ప్రతి పుస్తకం తాలూకు కాపీ నీకు కూడా ఒకటి యిస్తూ ఉండే వాడిని గదూ. నీ లైబ్రరీలో వెదుకు, దొరుకుతుంది. ఒక మారు చదువు'

-వెదికాను దొరకలేదు.

నేనయితే మరచిపోయానుగాని జీవి ఆ విషయాన్ని అంతటితో వదలదలుచుకోలేదు.

'దొరకక యేమవుతుంది? పుస్తకం ఎక్కడ పెట్టావో అక్కడ వెదుకు!'

-ఈ మాటలన్నీ ప్రయోజనం లేనివని తెలిసిపోయింది.

పుస్తకాలన్నీ జాగ్రత్తగా దాచుకోవడం అప్పుడు, యిప్పుడు కూడ వంటబట్టని మనిషి గనుక జీవికి ఆ యిబ్బందిలేదు.

దాన్ని వెదికి తెచ్చి నా చేత మళ్లీ చదివించే ప్రయత్నంలో ఆయన తన ముగ్గురు పబ్లిషర్లకూ ఉత్తరాలు వ్రాశారు.

నలభయి, యాభయి పుస్తకాలు వ్రాసిన జీవి, ముగ్గురు పబ్లిషర్లను మాత్రమే పోషించారు.

ఆ ముగ్గుర్లోనూ యిప్పుడు యిద్దరు అవతారాలు చాలించారు. మూడో మనిషి వున్నాడు గాని యింకేదో వ్యాపారం చూసుకుంటున్నాడు.

వాళ్ల దగ్గర్నుంచి యీ పుస్తకం సంపాదించడం అసాధ్యం అని తేల్చుకుందుకు రెండు మూడు నెలలు పట్టింది.

## మీ జి.కె. ఎంత?

(1) స్పేస్‌షటిల్ 'ఛాలెంజర్' పేలిపోయినప్పుడు మరణించిన స్కూలు టీచరు పేరేమిటి?

(2) శిఖ్ఖుల 'మాగ్నాకార్టా'అని దేనిని పిలుస్తారు?

(3) 'రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా' ఎప్పుడు స్థాపించబడినది?

(4) 'ఐరన్ లేడి' అంటే మార్గరెట్ థాచర్. మరి ఐరన్ 'బట్టర్‌ఫ్లై' అంటే ఎవరు?

(5) ఆర్.కె. నారాయణ్ ఆత్మకథ పేరేమిటి?

(6) ఒకదేశం 'స్టాంప్' మీద కేవలం 'ఐలాండ్' అని మాత్రమే వ్రాసి వుంటుంది. అది ఏ దేశం?

(7) భూటాన్ కరెన్సీ ఏమిటి?

(8) హిందీ హాస్యనటి "టున్-టున్" అసలు పేరు ఏమిటి?

(9) భారతదేశంలో మొట్టమొదటి 'మహిళా కళాశాల' ఎప్పుడు ఎక్కడ స్థాపించబడింది?

(10) సంగీత నాటక అకాడెమి ఎప్పుడు స్థాపించబడింది?

(జవాబులు ఈ సంచికలోనే)

-జై

పుస్తకాలకు పునర్జన్మ దోషం లేదు, అవి 'ముక్తి' పొందినాయి (ధని కొండకు కృతజ్ఞతలు)-అని నిర్ధారణ చేసుకున్నాక, 'అసలు యింత బాధయెందుకు? మూల రచయితకు వ్రాసి ఒక పుస్తకం కాపీ తెప్పించుకుంటే మంచిది గదూ-అన్న భావం మెరుపులా మనసులో ప్రవేశించింది ఆయనకు

అప్పటి నుంచి యిదే వేటలో వున్నారు. ఇంగ్లీషులో పుస్తకం పేరు-రచయిత పేరు గుర్తు తెచ్చుకుందుకు చేసిన ప్రయత్నం సగం ఫలించింది. రచయిత పేరు 'ఆర్థరర్ రాబ్సన్'గా లీలగా మనసుకు తట్టింది.

ఇప్పుడు లండన్ వాళ్లు అసలు అలాంటి మనిషి పుట్టనే లేదు, మా గడ్డ మీద పెరగలేదు-అన్నారన్నమాట.

నా సమస్య నేను యేదో రకంగా పరిష్కారం చేసుకున్నాను. ఆ పుస్తకం లేకపోయిన యిప్పుడు యిబ్బంది యేమీ లేదు. కాని ఆయన యీ విషయం అంతగా పట్టించుకోరు.

నా పుస్తకం....నా పుస్తకం. ..యేమయిపోయింది, ఇదీ తపన!

తప్పిపోయిన కుమారుడో! కుమార్తె కోసమే వెంపర్లాడుతున్నట్లుగా కనిపించినప్పుడల్లా యిదే ప్రస్తావన అయిపోయింది, విసుగు విరామమూ లేకుండా.

'అసలు, మనుషులు కధలు వ్రాస్తూ జంతువుల మీద ఎందుకు పెట్టాలి చెప్పండి-యిలాంటి యిబ్బందులు?'' అనడిగాను

'సంప్రదాయం'

దాన్నే ప్రశ్నిస్తున్నానంటే, ఆయనకు కోపం రాకతప్పదు

'విష్ణుశర్మ ప్రవేశపెట్టాడు ఆ పద్ధతి'

-విశ్వనాధ సత్యనారాయణగారి దగ్గర ఇంగ్లీషు నేర్చుకున్న విష్ణుశర్మే.

ఆయన యింకా యిలా చెప్పారు.

'ఆ రోజుల్లో రాజులు, మంత్రులు చేస్తున్న పనులను, అవకతవకలను ప్రత్యక్షంగా పేరుపెట్టి విమర్శించటానికి గుండె ధైర్యం లేక. . .అవకాశం లేక ...'

అప్పటికి భారత రాజ్యాంగం లేకపోవడం, వాక్ స్వాతంత్ర్యం లేకపోవడం గొప్ప లోపం అయిపోయిందన్నమాట సాహిత్యానికి.

'అంటే మనుషులు చేస్తున్న వెర్రి మొర్రి పనులు జంతువులకు ఆపాదించి వాటిని స్కేప్ గోట్స్ చేశారన్నమాట'' అన్నాను.... ఆయన భావాన్ని చివరిదాకా లాగి.

'సరీగా అలాగే జరిగింది '

'సరే మీరయితే మనుషుల కోపాల బారి నుంచి తప్పించుకున్నారు. మరి జంతువుల గతి యేమిటి?'

'అంటె?'

'లేనిపోని కాపురుష లక్షణాలన్నీ జంతువులకు ఆపాదించారు గదా. .. ఆ రకంగా వాటికి అన్యాయం చేయలేదా మీ రచయితలు?'

'ఇంత కంటె యింకేం కావాలి? మనిషికి ఉన్న భయం ఏనుగు మీద పెట్టారు నక్క 'జిత్తుల మారిది' అన్నారు ఈ రోజున బయాలజిస్టులు-బయోసైకాలజిస్టులు చెబుతున్నారు నక్క అంత అమాయకమయిన జంతువు మరోటి లేదని'

'యేం చేస్తాం అలా జరిగిపోయింది అంతే-' అని భరతవాక్యం పలికారు జీవి.

అసలు విషయానికి వస్తూ 'అసలు భయం ఎందుకు కలుగుతుంది?'' అన్నారు.

జవాబు చెబుతూ-'రెండే రెండు కారణాలు...

ఒకటి: కావాలనుకున్నది దొరకదేమోనని

రెండు: సంపాదించుకున్నది మరెవరయినా ఎత్తుకుపోతారేమోనని●

ఈ భయయంతోనే యేనుగయినా, మనిషయినా కుంగి కృశించిపోతున్నాడు' అన్నారు

-ఏనుగంతవాడు పీనుగయినాడు అన్న సామెత గుర్తు వచ్చింది.

'ఇంతకూ ఆర్థరర్ రాబ్‌సన్‌ను యేం చేద్దాం?'' అని ప్రశ్న వేశారు.

మరచిపొమ్మని నేను యెప్పుడో చెప్పాను ప్రయోజనం లేని పనులు చేయడంలో నాకెప్పుడూ విశ్వాసం లేదు.

కాని ఆయనే పరమార్థం అంతా అందులోనే యిరుక్కుపోయివున్నట్లు, దాన్ని వెలికితీసి అందరి ముందు పెడితే తప్ప సార్థకత లేదన్నట్లు ప్రవర్తిస్తున్నారు.

ముప్పయి ఎనిమిదేళ్ల క్రితం వ్రాసిన పుస్తకం లేదు.

దానిమూల రచయిత మటు మాయం అయిపోయాడు అతని అస్తిత్వానికే ఎసరు వచ్చింది

'జీవి' యాతన యెంత ఫలితం లేదని తెలిసినా, నేను అర్థం చేసుకోగలను.

ఆయన వ్రాసిన పుస్తకం, ఆయనకు కాస్తో కూస్తో పేరు, పెన్నిధి తెచ్చిపెట్టిన పుస్తకం-అన్నారు దాన్ని.

జీవితంలో కొన్ని సందర్భాలు మరచిపోవడంలోనే యెంతో సుఖం, నిదానం వున్నాయి.

'మరిచిపోదాం అనుకున్న కొద్దీ ముందుకు వచ్చి ప్రశ్నార్థకంగా నా మనసులో మెదులుతున్నాడు ఆర్థరర్ రాబ్‌సన్-' అన్నారు జీవి

పోస్ట్‌పర్సన్ ఉత్తరాలు తెచ్చి యిచ్చింది.

ఒక్కొక్కటే విప్పి చూస్తున్నాను.

'మీ దైనందిన వ్యవహారం మొదలయింది నేనిక వెళ్లి వస్తాను' అన్నారు జీవి

సమాధానంగా నవ్వి వూరుకున్నాను.●

## తెరమీద మాత్రమే తల్లి



హిందీ చిత్రరంగంలో హీరోలకి తల్లిగా నటించిన వారే నిజ జీవితంలో భార్యలైన సందర్భాలెన్నో వున్నాయి. ఈ సందర్భంగా సునీల్ దత్‌ను చెప్పుకోవచ్చు మదర్ ఇండియాలో తల్లిగా నటించిన నర్గీస్‌నే తన సహధర్మచారిణిని చేసుకున్నాడు సునీల్. ఇప్పుడు అదే అడుగుజాడల్లో నడవబోతున్నాడట సన్నీడియోల్

'యతీమ్' చిత్రంలో తన సవతి తల్లిగా వేసిన సుజాతామెహతాపై సన్నీకళ్లు పడ్డాయట. 'ప్రతిఘాత్' చిత్రం అనుకోకుండా విజయవంతం కావటంతో సుజాత పని మహా జోరుగా వుందట. వీళ్ల వ్యవహారానికి డింపుల్ ఆమోదిస్తుందా అంటే ప్రస్తుతానికి ఓ.కె. అందట ఈ మధ్య ఒక పార్టీకి వచ్చిన సన్నీ కళ్లు సుజాత మీద పడ్డాయట. అంతే విష్‌లు చేసుకోవటమూ. . చేయి చేయి కలుపుకొని ఎంచక్కా అక్కణ్ణించి ఉడాయించటం జరిగిపోయాయట అందరూ నోరెళ్లబెట్టి చూస్తుండగా! ఇవి సినిమారంగంలో మామూలేగా! మరి అయితే సుజాతను భార్యగా స్వీకరిస్తాడో స్వీకరించడో అనేది 'లెటజ్ వెయిట్ అండ్‌సీ .!'